క్లుప్తంగా

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

మాగనూర్: ఉమ్మడి జిల్లాలోని ఆత్మీయ సమ్మేళనాన్ని విజయంతం చేద్దామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని భూత్పూర్ రోడ్‌లో ఏఎస్ఎన్ గార్డెన్‌లో ఉదయం 10గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లికృష్ణ రావుతో పాటు ఎమ్మెల్యేలు పాల్గొంటారని, ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గ్రంథాలయ అభివృద్ధికి విరాళం



ఊట్కూరు: మండలంలోని ఓబులాపూర్ పాఠశాలలో గ్రంథాలయంలో కొత్త పుస్తకాల కొనుగోలుకోసం కీ.శే యన్ నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు యన్ సుధాకర్‌రెడ్డి రూ. 5వేలు నగదు అందించారు. ఈ మేరకు.. హెచ్ఎం గురునాథ్ మాట్లాడుతూ.. పాఠశాలలో గ్రంథాలయం అభివృద్ధికి నగదు అందజేయడంతో అభినందించారు. కార్యక్రమంలో పీఎస్‌టీఎస్ వైస్ చైర్మన్ రాంరెడ్డి, శివారెడ్డి, ఉపాధ్యాయులు ప్రవీన్, బీమకవి, హన్మంతు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం



దామరగిద్ద: మండలంలోని గత్ప గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీ కృష్ణ బదిలీపై వెళ్లడంతో గత్ప మాజీ సర్పంచ్ రాములు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో శనివారం సన్మానించారు. ఈ మేరకు.. మాజీ సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ మహాదేవమ్మ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శి విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేశారని కొనియాడారు. బదిలీపై మండలంలోని శాసన్‌పల్లి పంచాయతీ కార్యదర్శిగా వెళ్లారన్నారు. అనంతరం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వెంకట్రాములు మోహన్‌రెడ్డి, భీంషప్ప, నరేష్, చెన్నప్ప, భరత్, వెంకటప్ప, సిద్దప్ప, పాల్గొన్నారు.

మొత్తం ఖాళీలను ప్రకటించాలి

నారాయణపేట రూరల్ : హింది టీజీటీలో మొత్తం ఖాళీలను ప్రకటించాలని హింది పండిత్ అసోసియేషన్ నాయకులు నర్సింహ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 516 హింది టీజీటీ ఖాళీలను నోటిఫికేషన్‌లో ప్రకటిస్తే ప్రొవిజనల్ లిస్ట్‌లో 422మంది అభ్యర్థుల ఫలితాలు ప్రకటించారని, 94పోస్టులకు సంబంధించి నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత పొందిన అందరి వివరాలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



దామరగిద్ద: మండలంలోని కండెన్‌పల్లిలో ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులను శనివారం మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సమక్షంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. రోడ్డు నిర్మాణంతో ఎంతో సౌకర్యం కల్గుతుందన్నారు. ప్రభుత్వం ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయులు బాల్‌రెడ్డి, శరణ్యానాయక్, శ్రీనివాస్, ఖాజా, తంబలి రఘు, సురేష్‌రెడ్డి, భీమేష్, అంజప్ప, హన్మంతు, నర్సింహులు పాల్గొన్నారు.

అటకెక్కిన భూసార కేంద్రాలు

- 2018లో మినీ భూసార కేంద్రాలు మంజూరు
- గతంలో విద్యుత్ సమస్యతో ఏర్పాటులో జాప్యం
- జిల్లాకు 77 మంజూరైనా అందని సేవలు
- పైలెట్ ప్రాజెక్టులో మాత్రమే కార్డుల అందజేత



ఊట్కూర్ మండలం కొల్లూర్‌లో భూసార పరీక్షలు ఎలా నిర్వహించాలో చూపిస్తున్న ఏఓలు (ఫైల్)

మండలాలు	ఏఈఓల క్లస్టర్‌లు
మక్తల్	09
ఊట్కూర్	10
నర్వ	07
మాగనూర్	07
కృష	05
మద్దూర్	08
దామరగిద్ద	08
కోస్గి	07
నారాయణపేట	07
దన్వాడ	04
మరికల్	05
11 మండలాలు : 77 క్లస్టర్లు	

నర్వ: రైతులు తాము పండించే పంటకు దిగుబడి తగ్గిందని, భూసార లోపంతో పంట ఎదుగుదల లోపాలని, సరైన పంటల సాగుకు భూసార పరీక్షలు తెలియక రైతులు వివిధ సమస్యలతో వ్యవసాయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు భూసార పరీక్షలు చేసుకుని అందుకు అనుకూలమైన పంటలకు భూసార పరీక్షలు తప్పనిసరి అని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అతి తక్కువ భూసార పరీక్షల కేంద్రాలతో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా భూసార పరీక్షలు అందని ద్రాక్షగా మారింది. దీంతో వ్యవసాయ శాఖ మినీ భూసార పరీక్ష కేంద్రాలను గతంలో మంజూరు చేసింది. ఈ కేంద్రాల ద్వారా ఆయా గ్రామాల్లో సేకరించిన మట్టి నమూనాలను అక్కడే పరీక్షించి రైతులకు భూసార పరీక్షా పత్రాలను అందజేయాలని ఆదేశించింది.

ఏఈఓల క్లస్టర్ల పరిధిలో..

జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా మినీ భూసార పరీక్షల కేంద్రాలు 2018లో ఏఈఓల క్లస్టర్లలో 77 మినీ కేంద్రాలను మంజూరు చేశారు. మినీ కేంద్రాలు మంజూరైన పరీక్షల నిమిత్తం వినియోగించే కెమికల్స్ పూర్తిస్థాయిలో సరఫరా చేయక ఏర్పాటుకు నోచుకోలేదు. వ్యవసాయ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు భూ సమగ్ర సర్వేలో అధికారులు రైతుల నుంచి సేకరించిన మట్టి నమూనాలు అన్ని గ్రామాల వారీగా వీటన్నింటిని సేకరించిన అధికారులు, భూసార పరీక్షలు నిర్వహించేందుకు కిట్లు ఉన్న కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేక శాంపిల్స్‌ను జడ్చర్లకు పంపించారు. అక్కడ నిర్వహించిన పరీక్ష ఫలితాల కార్డులను తమకు అందించలేదని రైతులు చెబుతున్నారు.

10 పైలెట్ గ్రామాల ఎంపిక..

ఇదిలా ఉండగా జిల్లాలో మంజూరైన భూసార పరీక్ష కేంద్రాల్లో ఒక్కటీ పనిచేయకపోవడంతో ఇక్కడ ఎలాంటి భూ పరీక్షలు నిర్వహించలేదు. ఈ పరిస్థితుల్లో రైతుల సాగును ప్రోత్సహించేందుకు చేపట్టిన పైలెట్ ప్రాజెక్టులో మండలానికి ఒక్క గ్రామంలో భూసార పరీక్షలు చేపట్టాలని వ్యవసాయ శాఖ ఆదేశాలు జారీచేసింది. దీంతో జిల్లాలోని 11మండలాల్లో మండలానికి ఒక్క గ్రామాన్ని ఎంపిక చేయడంతో మట్టి నమూనాలు సేకరించి జడ్చర్లకు పంపించి ఫలితాలు రైతులకు అందించారు.

భూసార పరీక్షలు తప్పనిసరి..

రైతులు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రధానంగా భూమే కారణమవుతుంది. మట్టి నమూనాల ద్వారా భూసార పరీక్షలు చేయించుకుంటే సాగుకు ఆ భూమిలో ఏ పంటకు అనుకూలమో తెలుస్తుంది. దీంతో భూసార పరీక్షల ద్వారా పంటకు కావాల్సిన సేంద్రియ, రసాయన ఎరువులు మందుల వినియోగం ఎంత శాతం వాడితే పంట దిగుబడి సాధించవచ్చనేది తెలుసుకోవచ్చు. ఇవన్నీ జరగాలంటే తప్పనిసరిగా భూసార పరీక్షలు జరగాలి. కానీ, ఇక్కడి కేంద్రాలకు సరిపడా సామగ్రి, కెమికల్స్ పూర్తిస్థాయిలో సరఫరా చేయకపోవడంతో పరీక్షలు నిర్వహించలేకపోతున్నట్లు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

రైతువేదికలో..



గతంలో మన తెలంగాణ–మన వ్యవసాయ కార్యక్రమంలో గ్రామాల్లో మట్టి నమూనాలు సేకరించారు. నమూన పరీక్షల అనంతరం ఫలితాల కార్డులను అందించలేదు. రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతువేదికల్లో మినీ భూసార పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తే ఆయా గ్రామాల రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

– నవాజ్, రైతు, బొక్కర్‌పల్లి గ్రామం

కార్డులు అందించాలి..



ప్రతి క్లస్టర్ రైతువేదికల్లో మినీ కిట్ల ద్వారా భూసార పరీక్షలు చేసుకునేందుకు వ్యవసాయ అధికారులు చొరవ చూపాలి. పంటల సాగులో రైతులు నష్టపోకుండా భూసారాన్ని బట్టి ఎరువులు, క్రిమిసంహారక మందులను వాడి అధిక దిగుబడులు సాధించేందుకు భూసార పరీక్షలు ఎంతో ఉపయోగపడుతాయి.

– రాములు, రైతు పెద్దకడ్మూర్

ఉన్నతాధికారులకు విన్నవిస్తాం..

రైతులు సాగు చేస్తున్న భూముల మట్టి పరీక్షలను ప్రతి మూడేళ్లకు ఒక్కసారి చేసుకోవాలి. ఉమ్మడి జిల్లాలో జడ్చర్ల వద్ద మాత్రమే భూసార పరీక్ష కేంద్రం ఉంది. దీంతో 2018లో ఏఈఓల క్లస్టర్‌ల వారీగా మినీ కేంద్రాలను మంజూరు చేసింది. ఈ కేంద్రాలకు సరిపడా కెమికల్స్, సామగ్రి పూర్తిస్థాయిలో సరఫరా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో మినీ పరీక్షా కేంద్రాల ఏర్పాటు కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– నాగేష్‌కుమార్, ఏడీఏ

పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ



ఊట్కూర్‌లో పల్స్‌పోలియో ర్యాలీలో పాల్గొన్న వైద్యసిబ్బంది



మద్దూరులో..

మరికల్: చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో వేయించాలని డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులచే పోలియో చుక్కలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద బూత్‌లను ఏర్పాటు చేశామని, 0–5 ఏళ్ల లోపు చిన్నారులకు వేయించాలని కోరారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది అరవింద్, బస్వరాజ్, సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని పులిమామిడిలో శనివారం వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో పల్స్‌పోలియో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు.. నరేందర్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు విధిగా వేయించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సురేష్‌బాబు, బాలరాజు, చిట్టెమ్మ పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలో పల్స్‌పోలియో కార్యక్రమానికి ఏర్పాటు పూర్తి చేసినట్లు మండల వైద్యాధికారిణి శ్రీలత శనివారం తెలపారు. మండలంలోని 6,842మంది 0– 5ఏళ్ల లోపు చిన్నారులకు ఈ పల్స్ పోలియో చుక్కలు వేయడానికి 58బూత్‌లను ఏర్పాటుతోపాటు రెండు మొబైల్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దాదాపు 240మంది సిబ్బంది, 6 రూట్‌లలో సూపర్‌వైజర్లను ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశలు, విద్యార్థులచే పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

మాగనూర్: మండలంలోని అన్నిగ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి విరోజ అన్నారు. శనివారం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి పల్స్‌పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడతూ.. ఐదేళ్లలోపు చిన్నారులకు.. తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుధా, ల్యాబ్‌టెక్నీషియన్ అజయ్, హెచ్ఎం నర్సింహులు, ఆశా కార్యకర్తలు రేణుక, కృష్ణవేణి, సరిత పాల్గొన్నారు.

ధన్వాడ: నేడు నిర్వహించనున్న పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ అధికారిణి నాగజ్యోతి తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో పల్స్‌పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం ఉదయం మండలంలో 22 బూత్‌లను ఏర్పాటు చేశామని, ఇందులో మొత్తం 0–5 సంవత్సరాలు చిన్నారులు 2190 మంది ఉన్నారని తెలిపారు. 22బూత్‌లలో పల్స్‌పోలియో చుక్కలు వేస్తామని 4న ఇంటింటికీ తిరిగి మిగిలిన వారికి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ కథలప్ప, శోబరాణి, ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాగనూర్‌లో..

బాధిత కుటుంబానికి పరామర్శ

మరికల్: మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మంగలి సత్యమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పరామర్శించారు. పార్టీ పరంగా అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్, రామకృష్ణ, రఘు, ఆంజనేయులు, శేఖర్, హరీష్ పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ధన్వాడ: అనాథ శవానికి శనివారం గ్రామ పంచాయతీ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్‌స్టాండ్‌లో తన భర్తతో కలిసి ఉంటూ జీవనం కొనసాగిస్తున్న మహిళ (55) శుక్రవారం రాత్రి మృతి చెందింది. అనాథ కావడంతో అంత్యక్రియలు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో పంచాయతీ సిబ్బంది మృతదేహాన్ని ట్రాక్టర్‌లో తీసుకెళ్లి స్మశానంలో పూడ్చిపెట్టారు.

ఆడపిల్లలను తప్పకుండా చదివించాలి

ఆత్మకూర్: మహిళా సాధికారత చదువుతోనే సాధ్యమని, ఆడ బిడ్డలను తప్పకుండా చదివించాలని జిల్లా మహిళా, శిశుసంక్షేమశాఖ అధికారి శ్రీవాణి, ఫైనాన్స్ అధికారి సుమ, ఎస్ఐ నరేందర్ అన్నారు. శనివారం స్థానిక విశ్వభారతి ఉన్నత పాఠశాలలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలతో అనార్థాలు, లింగవివక్ష, చదువుకోవడం వల్ల ప్రయోజనాలు, ర్యాగింగ్, సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, సైబర్‌నేరాలు, సెల్‌ఫోన్ వాడకంవల్ల కలిగే నష్టాలు, క్రమశిక్షణ అంశాలపై వివరించారు.

ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలి



ఉపాధి పనులపై సమీక్షా నిర్వహిస్తున్న డీఆర్‌డీఏ పీడీ రాజేశ్వరి

మద్దూరు: ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యతోపాటు పనులు పెంచాల్సిన అవసరం ఉందని డీఆర్‌డీఏ పీడీ రాజేశ్వరి తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి మండలంలో పనిచేస్తున్న ఉపాధి టీఏ, పంచాయతీ కార్యదర్శులతో ఉపాధి పనులపై గ్రామాల వారిగా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలను కేంద్రం కరువు మండలాలుగా ప్రకటించింది. గ్రామాల్లో ఉపాధి పనుల్లో వేగం మాత్రం కనిపించడం లేదని, గ్రామాల్లో ఉన్న కూలీ సంఖ్యకు, పని వచ్చే వారి సంఖ్యకు చాలా తేడా ఉందన్నారు. కూలీలకు గిట్టుబాటు అయ్యే విధంగా పనులు కల్పించాలని సూచించారు. ప్రస్తుత సీజన్‌లో బోర్లు వట్టి పోవడంతో సాగు చాలా తక్కువగా ఉందని, సరైన రీతిలో పనికల్పించాలన్నారు. వచ్చే వారంలో ఉపాధి పనుల్లో ప్రగతి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాములు, ఎంపీఓ విజయలక్ష్మి, ఎంపీఓ సిద్దేశ్వర్, మండల టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

షీటీమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న ఏఎస్ఐ శ్రీదేవి

నారాయణపేట రూరల్ : మహిళలు షీ టీమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు. శనివారం పట్టణంలోని లిటిల్‌స్కాలర్స్ స్కూల్ విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, 1930 మహిళా హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని, అమ్మాయిలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్ఎం, టీచర్లు, షీటీమ్ సభ్యులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



నిడ్జింతలో టీకాను వేస్తున్న పశువైద్యసిబ్బంది



కాన్‌కుర్తిలో పశువులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

మద్దూరు: పశువైద్యశాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని గోకుల్‌నగర్, నిడ్జింత, రెనివట్ల, పల్లెర్ల తదితర గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యురాలు విశాల తెలిపారు. కార్యక్రమంలో వీఏ రాజశేఖర్, యుద్దం, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

దామరగిద్ద: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు విధిగా వేయించాలని పశువైద్యాధికారిణి సబితా అన్నారు. శనివారం మండలంలోని కాన్‌కుర్తి, వత్తుగుండ్ల గ్రామాల్లో గాలికుంటు నివారణ టీకాలను అందజేశారు. 277తెల్లజాతి పశువులకు, 76 గేదెలకు టీకాలు పంపిణీ చేశామన్నారు. కాపరులు తమ పశువులకు టీకాలను వేయించాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలానికి పాదయాత్రగా శివస్వాములు



ఎలిగండ్ల నుంచి పాదయాత్ర చేపట్టిన స్వాములు



మద్దూర్ నుంచి బయలుదేరి వెళ్తున్న స్వాములు

మరికల్: మండలంలోని ఎలిగండ్ల, ఎక్లాస్‌పూర్ తదితర గ్రామాల్లో శనివారం శివస్వాములు ఇరుముడి కట్టుకొని శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. అంతకుముందు భక్తులు గురుస్వాములు కట్టిన ఇరుముడిని నెత్తిన పెట్టుకొని ఓం నమశివయ్య అంటూ శ్రీశైలానికి పాదయాత్ర చేపట్టారు. శివరాత్రి నాటికి శ్రీశైలం చేరుకుంటామని భక్తులు తెలిపారు.

మద్దూరు: మండలంలోని శివ దీక్ష చేపట్టిన శివస్వాములు శనివారం పాదయాత్రగా శ్రీశైలానికి బయలుదేరి వెళ్లారు. స్థానిక కాచువాగు శివాలయంలో పూజారి రాకేష్ స్వామి చేతుల మీదుగా ఇరుముడులను కట్టుకొని, అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం నుంచి 12మంది స్వాములు పాదయాత్రగా బయలుదేరి వెళ్తున్నట్లు గురుస్వాములు అరుణ్, చందు, కనకాద్రి తెలిపారు. వీరిని కుటుంబ సభ్యులు మేళతాళాల మధ్య సాగనంపారు.

ప్రతిరోజు దినపత్రికలు చదవాలి



దిన పత్రికలతో నాయకులు

మాగనూర్: మండల పరిధిలోని కోల్పూర్‌లో మహాత్మ జ్యోతిబాయిపూలే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీకి ఉచితంగా శనివారం నుంచి అన్నిరకాల దిన పత్రికలను విరాళంగా వేయిస్తామని విగ్రహ కమిటీ నాయకులు కేవీ నర్సింహ తెలిపారు. అందులో భాగంగా శనివారం దిన పత్రికలను గ్రామస్తుల ఆధ్వర్యంలో వేయించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు కొంత సమయం కేటాయించి దినపత్రికలు చదవడంతో మేధస్సు పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మలను గుర్తించి ఉపాధి చూయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నారాయణపేట రూరల్: కులవృత్తుల వారిని ప్రోత్సహించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తు విశ్వకర్మలకు సైతం ఉపాధి అవకాశాలను చూయించాలని ఆ సంఘం జిల్లా నాయకులు మోనాస్‌రాజ్, బస్వరాజ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మహంకాళి ఆలయంలో శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ.. చేతి వృత్తులను ఆదుకునే చక్కటి ఆలోచన చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బస్వరాజు, నరేందర్, నవీన్, భీంశేఖర్, శ్రీనివాసచారి, రాజారత్నం, పరబ్రహ్మాం పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



ఊట్కూర్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని అశోక్ నగర్ శిశుమందిర్ పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. చక్కగా విద్యా బోధన చేసిన వారికి కమిటీ సభ్యులు వెంకట్రాములు, కృష్ణారెడ్డి హాజరై బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌గా విష్ణువర్ధన్, డీఈఓ నవ్య, ఎంఈఓగా నర్సింహాతోపాటు 30మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటివిద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మాగనూర్: మండల పరిధిలోని నేరడం శ్రీసిద్ధలింగేశ్వర విద్యాలయంలో స్వయంపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం పాఠశాల ఆవరణలో డ్యాన్స్ పోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ గంగాధర్, హెచ్ఎం కె స్వాతి, ఉపాధ్యాయులు పరుశురాం పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని ముగ్దుంపూర్ ప్రాథమికొన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. హెచ్ఎం నాగం శేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, నర్సింహులు, ఇందిరాదేవి, అపర్ణ, శ్రీదేవి పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని శ్రీసాయి సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం చక్కగా పాఠాలు బోధించిన వారికి హెచ్ఎం అన్నపూర్ణ అభినందించారు.

కృష్ణా: మండల పరిధిలోని గుడెబల్లూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈమేరకు.. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన వారికి హెచ్ఎం రాంరెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో విద్యార్థులు ఉత్తమ స్థాయిలో ఉండాలని, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమలో ఉపాధ్యాయులు, ఖుర్షీద, కృష్ణావేణి ,రేణుకా, ప్రతిభ, రుషిక, సుష్మ, కల్యాణి పాల్గొన్నారు.



మరికల్‌లో..



కృష్ణాలో..